TGTEL/26/A5513

వార్తదీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 65 | 07 బుధవారం అక్టోబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

మాజీ మావో యిస్టులను
రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ భివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రజలకు దసరా, దీపావళి కానుక..
పెరగనున్న విద్యుత్ చార్జీలు



తెలంగాణలో ప్రజల పరిస్థితి దారుణంగా తయారంది. దసరా, దీపావళి పండుగ ముందు ప్రభుత్వం ఏదైనా శుభవార్త చెప్తదేమో అని ఎదురు చూస్తున్న ప్రజలకు పిడుగు లాంటి వార్త తీసుకొచ్చింది ఈ ప్రభుత్వం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు.ప్రజలపై రూ.5,420 కోట్ల విద్యుత్ భారాన్ని మోపేందుకు ఈ సర్కారు సిద్ధమవుతున్నదని తెలిపారు. కరువు, ఎల్ నినో, పెరిగిన నిత్యావసర ధరలతో బాధపడుతున్న ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపొద్దని, తక్షణమే పెంచిన ఛార్జీలను తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని హరీష్ అన్నారు.

హార్ముజ్ జలసంధి వద్ద నౌకపై దాడి..
11 మంది భారతీయులకు గాయాలు



హార్ముజ్ జలసంధి వద్ద ఒక నౌకపై జరిగిన దాడిలో 11 మంది భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఒమన్ తీరంలో మంగళవారం ఈ ఘటన జరిగినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలివి. హార్ముజ్ జలసంధి వద్ద, ఒమన్ తీరంలో పనామాకు చెందిన ఎంటీ ఆన్ పీస్ అనే వాణిజ్య నౌకపై గుర్తు తెలియని వస్తువుతో దాడి జరిగింది. ఈ దాడిలో నౌకలో ఉన్న 12 మంది సిబ్బంది గాయపడ్డారు.వీరిలో 11 మంది భారతీయులు ఉన్నారు. ప్రమాదం జరిగిన సమయంలో నౌకలో 19 మంది ఉండగా.. వారిలో 17 మంది భారతీయులు. ఈ ఘటనపై వెంటనే సమాచారం అందుకున్న ఒమన్ అధికారులు సహాయక చర్యలు ప్రారంభించారు. నౌక వద్దకు చేరుకుని గాయపడిన వారిని రక్షించారు.

సుధాకర్ మృతదేహాన్ని చూసేందుకు వెళ్లకుండా అడ్డగింత..
పోలీసుల తీరుపై వేముల ఆగ్రహం



నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్యకు యత్నించి ప్రాణాలు కోల్పోయిన టీ స్టాల్ నిర్వాహకుడు సుధాకర్ మృతదేహాన్ని నివాళులర్పించేందుకు వెళ్లకుండా మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసం వద్దే పోలీసులు నిలిపివేయడంతో భీమ్‌గల్ వెళ్లలేకపోయారు.ఈ సందర్భంగా పోలీసుల తీరుపై వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. “చనిపోయిన వ్యక్తిని కడసారి చూసేందుకు కూడా వెళ్లనివ్వరా? కనీసం చివరి చూపు చూసి నివాళులర్పించే అవకాశం కూడా లేదా?” అని ప్రశ్నించారు. పోలాస సుధాకర్ .

ప్రభుత్వాధినేతగా 25 ఏళ్లు..
అతి కొద్దిమంది నేతల్లో
మోదీ ఒకరు!

- ప్రభుత్వాధినేతగా నిరంతరాయంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న మోదీ
- సిక్కిం మాజీ సీఎం పవన్ చామ్లింగ్ రికార్డును అధిగమించిన ప్రధాని
- ఒడిశాలో నవీన్ పట్నాయక్, బెంగాల్‌లో జ్యోతిబసు పేరిట సుదీర్ఘ పాలన రికార్డులు
- ప్రపంచంలో లీ క్వాన్ యూ, హున్ సేన్ వంటి నేతల సరసన చేరిన మోదీ
- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యంలో ఈ ఘనత సాధించడం విశేషం



జ్ఞానేశ్, ఇట్స్ డన్, బ్రో
రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: చీఫ్ ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ తన విధుల నుంచి తప్పుకోవాలని ఇవాళ విపక్షాలు ర్యాలీ నిర్వహించాయి. పార్లమెంట్ నుంచి నిర్వాచన్ భవన్ వరకు ర్యాలీ చేపట్టాయి. అయితే కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఓ ప్లకార్డు పట్టుకుని ర్యాలీ తీశారు. జ్ఞానేశ్.. ఇట్స్ డన్.. బ్రో.. టైం టు రిజైన్ అంటూ రాసిన ప్లకార్డును ఆయన పట్టుకున్నారు. వోట్ చోర్.. గద్దీ చోడ్ అన్న ప్లకార్డును కూడా కాంగ్రెస్ నేతలు పట్టుకుని ర్యాఈ తీశారు. మార్చింగ్ చేసిన కాంగ్రెస్ నేతలు ఆకాశవాణి భవన్‌కు చేరుకున్నారు. విపక్ష నేత రాహుల్ గాంధీ, అభిషేక్ బెనర్జీలు ఓ దశలో పోలీసు బ్యారికేడ్లను ఎక్కారు. ఓ బ్యారికేడ్‌పై నిలబడి రాహుల్ గాంధీ జాతీయ జెండాను ఊపారు. ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఇండియా కూటమి నేతలు అఖిలేశ్ యాదవ్, డెరిక్ ఒబ్రెయిన్, అభిషేక్ బెనర్జీలను పోలీసులు అరెస్టు చేశారు. ఈసీ ఆఫీసు వద్ద కూటమి నేతలు కొందరు ధర్నాకు దిగారు.

కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు అంటూ
తప్పుడు వార్త..
ఈనాడుకు కేటీఆర్ లీగల్ నోటీసులు..!



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పాస్‌పోర్టును తాత్కాలికంగా జప్తు చేయాలని కోర్టు ఆదేశించినట్లు ఈనాడు దినపత్రికలో ప్రచురితమైన వార్తపై కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. సెప్టెంబర్ 29న ప్రచురితమైన ఆ వార్త వాస్తవాలకు విరుద్ధంగా, పాఠకులను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని నోటీసులో పేర్కొన్నారు.కేటీఆర్ తరపు న్యాయవాది ఎన్. లలితారెడ్డి సెప్టెంబర్ 30న ఈనాడు ఎడిటర్, పబ్లిషర్, ప్రింటర్, రెసిడెంట్ ఎడిటర్, సంబంధిత రిపోర్టర్‌కు న్యాయ నోటీసు పంపించారు. వాస్తవానికి ఏసీబీ దర్యాప్తు అధికారి ప్రత్యేక కోర్టులో కేటీఆర్ పాస్‌పోర్టుకు సంబంధించి తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ మెమో మాత్రమే దాఖలు చేశారని, దానిని కోర్టు ఉత్తర్వుగా పేర్కొనడం సరికాదని.

TGTEL/26/A5513 వార్త దీపిక

ప్రభుత్వాధి నేతగా 25 ఏళ్లు

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజకీయ ప్రస్థానంలో ఒక అరుదైన మైలురాయిని చేరుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా 2001 అక్టోబర్ 7న బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి నేటి వరకు, ప్రధానమంత్రిగా కొనసాగుతూ.. ప్రభుత్వ అధినేతగా నిరంతరాయంగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. పాతికేళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరంతరాయంగా అధికారంలో కొనసాగిన అతికొద్ది మంది ప్రపంచ నేతల జాబితాలో ఆయన స్థానం సంపాదించారు.భారతదేశంలో, ఎన్నికైన ప్రభుత్వానికి అధిపతిగా సుదీర్ఘకాలం పనిచేసిన రికార్డును మోదీ ఇప్పటికే అధిగమించారు. గతంలో ఈ రికార్డు సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్ పేరిట ఉండేది. సిక్కిం డెమోక్రటిక్ ఫ్రంట్ నేత అయిన చామ్లింగ్ డిసెంబర్ 1994 నుంచి మే 2019 వరకు మొత్తం 24 సంవత్సరాల 165 రోజుల పాటు సీఎంగా పనిచేశారు.దేశంలో సుదీర్ఘకాలం ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒడిశాకు చెందిన నవీన్ పట్నాయక్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన జ్యోతిబసు కూడా ఉన్నారు. బిజూ జనతాదళ్ నాయకుడు నవీన్ పట్నాయక్ మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు 24 సంవత్సరాల 99 రోజుల పాటు సీఎంగా సేవలందించారు. ఆయన తన స్వచ్ఛమైన ఇమేజ్, విపత్తు నిర్వహణ సామర్థ్యం, మహిళా సాధికారత కార్యక్రమాలతో ప్రజల్లో మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, సీపీఎం నేత జ్యోతిబసు జూన్ 1977 నుంచి నవంబర్ 2000 వరకు 23 సంవత్సరాల 137 రోజుల పాటు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన హయాంలో అమలు చేసిన భూ సంస్కరణలు, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు.అంతర్జాతీయంగా చూస్తే, సింగపూర్ తొలి ప్రధాని లీ క్వాన్ యూ 1959 నుంచి 1990 వరకు ఏకంగా 31 ఏళ్లు నిరంతరాయంగా అధికారంలో ఉన్నారు. ప్రజాస్వామ్య దేశాల్లో సుదీర్ఘ పాలనకు ఆయనను ఒక ఆధునిక కొలమానంగా పరిగణిస్తారు. ఆయన నాయకత్వంలో సింగపూర్ పేదరికం నుంచి ప్రపంచంలోని అత్యంత సంపన్న దేశాల్లో ఒకటిగా ఎదిగింది. కంబోడియాలో హున్ సేన్ 1985 నుంచి 2023 వరకు ప్రధానిగా పనిచేసి, ఆధునిక ప్రపంచంలో ఎక్కువ కాలం పనిచేసిన నేతల్లో ఒకరిగా నిలిచారు. మలేషియాలో మహతీర్ మొహమ్మద్ రెండు పర్యాయాల్లో కలిపి 24 ఏళ్లకు పైగా ప్రధానిగా పనిచేశారు.ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత పోటీతత్వ ప్రజాస్వామ్యంలో వరుస ఎన్నికల విజయాలతో ఈ 25 ఏళ్ల మైలురాయిని చేరుకోవడం మోదీ విషయంలో ఒక ప్రత్యేకతగా నిలుస్తోంది. "వికసిత భారత్" లక్ష్యంతో ఆయన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది. ప్రపంచవ్యాప్తంగా దశాబ్దాల పాటు అధికారంలో ఉన్న అనేక మంది నేతలు వివాదాస్పద పాలకులుగా ముద్రపడగా, ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికవుతూ మోదీ ఈ ఘనత సాధించడం గమనార్హం.

హార్ముజ్ జలసంధి వద్ద నౌకపై దాడి..

మొదటిపేజీ తరువాయి

బాధితుల్ని ఒమన్‌లోని ఖసాబ్‌లో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ఈ దాడిని భారత్ ఖండించింది. భారతీయుల్ని రక్షించినందుకు ఒమన్ ప్రభుత్వానికి భారత్ కృతజ్ఞతలు తెలిపింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు జరుగుతుండటంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.వెంటనే కాల్పుల విరమణ పాటించాలని, ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలని భారత్ ఆకాంక్షించింది. వాణిజ్య నౌకలపై దాడి చేసి, సాధారణ ప్రజలు, నిర్మాణాలపై దాడి చేయడం సరికాదని ఇండియా వ్యాఖ్యానించింది. అంతర్జాతీయ జలమార్గాలు స్వేచ్ఛా ప్రయాణం ఉండాలని సూచించింది. ఇక, ఈ దాడికి పాల్పడింది ఎవరు.. దేనితో దాడి జరిగింది అనే వివరాలు ఇంకా తెలియరాలేదు. దీనిపై విచారణ కొనసాగుతోంది.

పోలీసుల తీరుపై వేముల ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

ఎలాంటి రాజకీయ పార్టీతో సంబంధం లేని సాధారణ వ్యక్తి అని, టీ స్టాల్ నిర్వహించుకుంటూ జీవనం సాగించేవారని ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడి తీవ్రంగా గాయపడిన వ్యక్తి చివరకు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.తన నియోజకవర్గానికి చెందిన వ్యక్తి మృతిచెందడంతో కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతదేహానికి నివాళులర్పించేందుకు మాత్రమే తాను వెళ్తున్నానని చెప్పారు. అయినప్పటికీ తనను ఇంటి వద్దే అడ్డుకోవడం ఏమిటని ప్రశ్నించారు."ఒక సాధారణ వ్యక్తి మృతిపై సానుభూతి వ్యక్తం చేయడానికి కూడా ప్రజాప్రతినిధికి స్వేచ్ఛ లేకపోవడం బాధాకరం. ప్రజా పాలన పేరుతో ఇలాంటి నిర్బంధం ఎదుకు?" అని వేముల ప్రశాంత్‌రెడ్డి నిలదీశారు. సుధాకర్ మృతిపై ఆయన సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనకు దారితీసిన పరిస్థితులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కేటీఆర్ పాస్‌పోర్టు జప్తు అంటూ

మొదటిపేజీ తరువాయి

నోటీసులో స్పష్టం చేశారు.కేటీఆర్ పాస్‌పోర్టును తాత్కాలికంగా జప్తు చేయాలని ప్రత్యేక కోర్టు ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదని నోటీసులో పేర్కొన్నారు. అదే సమయంలో రీజినల్ పాస్‌పోర్టు కార్యాలయం సెప్టెంబర్ 28న పాస్‌పోర్టు చట్టంలోని సెక్షన్ 10(3)(వ) కింద షోకాజ్ నోటీసు జారీ చేసి, వివరణ ఇచ్చేందుకు 15 రోజుల గడువు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. కోర్టు ఇప్పటికే పాస్‌పోర్టు జప్తునకు ఆదేశాలు ఇచ్చినట్లు వార్త ప్రచురించడం ద్వారా కేటీఆర్‌పై ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగే అవకాశం ఉందని న్యాయవాది పేర్కొన్నారు.వార్తకు ఆధారమైన సమాచారం, మూలాలు ఏమిటో వెల్లడించాలని, సంబంధిత కోర్టు రికార్డులు లేదా ఆదేశాలను రిపోర్టర్ పరిశీలించారా అనే అంశంపై వివరణ ఇవ్వాలని నోటీసులో కోరారు. అలాగే వార్తకు సంబంధించిన వాట్సాప్ సందేశాలు, ఈమెయిల్స్, నోట్స్, రికార్డింగ్స్, పత్రాలు, డ్రాఫ్ట్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ రికార్డులను భద్రపరచాలని సూచించారు.ప్రచురితమైన వార్తను తక్షణమే ఉపసంహరించుకుని, అదే ప్రాధాన్యతతో సవరణ ప్రచురించాలని, కేటీఆర్‌కు బేషరతు క్షమాపణ చెప్పాలని న్యాయ నోటీసులో డిమాండ్ చేశారు. ఆన్‌లైన్, ఈ-పేపర్, వెబ్‌సైట్, సోషల్ మీడియా, డిజిటల్ ఆర్కైవ్స్‌లోనూ సంబంధిత వార్తను సరిచేయాలని కోరారు. 48 గంటల్లో తగిన చర్యలు తీసుకోకపోతే సివిల్, క్రిమినల్ పరువునష్టం చర్యలతోపాటు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆశ్రయిస్తామని నోటీసులో స్పష్టం చేశారు.

మాజీ మావో యిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రతి ఇంటికీ సౌర విద్యుత్.. విద్యుత్ బిల్లులకు ఉపశమనం

నందిగామలో విద్యుత్ సేవా సేతు'కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజలకు అందుబాటులోకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయోజనాలు.

వార్త బిపీక న్యూస్ :

నందిగామ గాంధీ సెంటర్‌లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ సేవా సేతు' కార్యక్రమంలో ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విద్యుత్ శాఖ అధికారులు,కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్--ముఫ్త్ బిజ్లీ యోజనపై ప్రజలకు అవగాహన కల్పించడం, ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటును ప్రోత్సహించడం ఈ సేవా సేతు కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు వివరించారు.అర్హత కలిగిన గృహ వినియోగదారులకు సబ్సిడీ,దరఖాస్తు విధానం,నెట్ మీటరింగ్, సోలార్ ప్లాంట్ ఏర్పాటు తదితర అంశాలపై ఒకే వేదికగా సమాచారం అందించేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేస్తోందని తెలిపారు. ఇంటి పైకప్పుపై సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవడంతో పాటు పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీతో పాటు బ్యాంకు రుణాలు, సాంకేతిక మార్గదర్శకాలు, సోలార్ వెండర్ల సేవలు అందుబాటులో ఉండటంతో ప్రజలకు ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని అధికారులు తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో సేవా సేతు అభియాన్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది.ప్రజలకు నేరుగా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే సౌమ్య పేర్కొన్నారు. నందిగామ నియోజకవర్గ ప్రజలు సేవా సేతు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని సోలార్ విద్యుత్ ప్రయోజనాలను పొందాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి వినతి పత్రం

వార్త బిపీక న్యూస్ :

రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారికి ఆయన నివాసం లో ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు బాపట్ల పట్టణ నాయకులు కె.శరత్ మాట్లాడుతూ..... ఆశా వర్కర్లు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా తక్కువ పారితోషికంతో పనిచేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, పనికి తగిన పారితోషికం ఇవ్వాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. అలాగే ఆశా వర్కర్లకు పని భారం తగ్గించాలని, పెండింగ్‌లో ఉన్న పారితోషికాలు వెంటనే చెల్లించాలని,సెలవులు మరియు ఇతర కార్మిక హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు.కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లను కేవలం ప్రోత్సాహకాలపై ఆధారపడే విధానంలో కాకుండా,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి తగిన వేతనాలు,సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కే. శరత్ కోరారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు సీఐటీయూ వారి పోరాటాలకు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ, గ్రామీణ ప్రాంత ఆశ కార్యకర్తలు, బాపట్ల మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణవేణి,రాహేలు, కోటమ్మ,సుజాత,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని పనులపై చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించారు. రాజధాని ప్రాంతంలో ప్రతి నెలా కనీసం రూ. 2 వేల కోట్ల విలువైన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులకు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణతో పాటు వివిధ నిర్మాణ సంస్థల ప్రతినిధులతో సీఎం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. గత నెలలో రాజధాని పరిధిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు పూర్తయినట్లు అధికారులు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి నివేదించారు. నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా చేరుకోవాలంటే పనుల వేగాన్ని మరింత పెంచాలని చంద్రబాబు సూచించారు. ప్రస్తుతం అమరావతిలో 152 ప్రాజెక్టులకు సంబంధించి సుమారు 41 వేల మంది కార్మికులు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని మంత్రి నారాయణ వివరించారు. వివిధ నిర్మాణ సంస్థలు చేపట్టిన పనుల పురోగతిని సీఎం స్వయంగా ఆరా తీశారు.రాజధాని అభివృద్ధిలో కీలకమైన ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ప్రాజెక్టు పనులను త్వరితగతిన పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చోటుచేసుకోకూడదని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.

పోలవరం నియోజకవర్గంలో ఆశా, అంగన్వాడీల నిరసన స్వరం.. ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి పత్రం!

వార్త బిపీక న్యూస్ :

పోలవరం నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు విభిజి రామ్‌జీ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించి, న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ మంగళవారం బర్రింకలపాడులోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తమ ఉద్యోగ పరమైన ఇబ్బందులు, వేతనాలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, వాటిపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, విభిజి రామ్‌జీ ఉద్యోగులు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమైనవని కొనియాడారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయమైన డిమాండ్లను పరిష్కరిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ప్రజలకు సేవలందించే సిబ్బందికి అవసరమైన సహకారం మరియు భరోసా అందించడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.



గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రజాపాలనతో సమాధానం..

ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి..

వార్త బిపీక న్యూస్ :

గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రజా పాలనతో సమాధానం చెప్పడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారము నియోజకవర్గ పరిధిలో భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని కుమార్ ఫంక్షన్ హాల్‌లో భూత్పూర్ మండలానికి చెందిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.అదేవిధంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి, భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తదుపరి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలను రైతులను పట్టించుకోకుండా నాయకులు అడ్డగోలుగా దోచుకున్నారు అనిఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ప్రజాపాలన తోనే సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ఈ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో భూత్పూర్ చైర్మెన్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు,వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు,వార్డ్ నంబర్లు,సీనియర్ నాయకులు,మహిళలు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులు లేని విద్యార్థులకు చేయూత.

వార్త బిపీక న్యూస్ :

తల్లిదండ్రుల లేని విద్యార్థులకు చేయూత ఇవ్వటం సంతోషకరమని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు,సామాజిక సంఘ సేవ ప్రముఖులు అయిన ఇన కొల్లు పోలీసురావు అన్నారు.బాపట్లలో హోప్ హాస్టల్లో తల్లిదండ్రులు కోల్పోయిన వారు ఆ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న వారికి కేసన వెంకటేశ్వరమ్మ వారి తల్లిదండ్రుల శేషు,శేషమ్మ జ్ఞాపకార్థం,వారి అక్క మునీశ్వరి కుమారుడు శేషుబాబు జ్ఞాపకార్థంగా ఆ విద్యార్థులకు అందరికీ దుప్పట్లు,కొబ్బరి నూనె,పెన్ను లు,బిస్కెట్స్ మొదలగునవి అందించారు. ఈ సందర్భంగా ఇనకొల్లు పోలీసురావు మాట్లాడుతూ.....దాతృత్వం కలిగి జీవించాలని సేవా దృక్పథం కలిగి ఉన్న వెంకటేశ్వరమ్మ ను,మునేశ్వరి అమ్మను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా 30 మంది విద్యార్థులకు దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు కె.వెంకటేశ్వరమ్మ,ఎన్ మునేశ్వరి,ఎన్ శివాజీ విద్యార్థునులు,హాస్టల్ యాజమాన్యం పాల్గొన్నారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

డిపో గౌరవ అధ్యక్ష పదవికి తోపాజీ అనంత్ కిషన్ రాజీనామా

ఆర్టీసీ కార్మికుల ఎన్నికల సమయంలో కీలక పరిణామం

సంగారెడ్డి, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టిజేఎంయూకు రాజీనామా చేసి టిడబ్ల్యూయూ యకు మద్దతు ప్రకటిస్తున్నట్లు మీడియా సమావేశంలో ప్రకటించిన తోపాజీ అనంత్ కిషన్ పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తాను టీజేఎంయూ పక్షాన వున్న సంగారెడ్డి ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్ష పదవికి తాను రాజీనామా చేస్తున్నానని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఈ నెల 9న జరగనున్న ఎన్నికల్లోని గెలిపించేలా తాము శాయశక్తులా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హఫీజ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్ పాల్గొన్నారు.



తాండూర్ అభివృద్ధికి నిధుల వరదల

తాండూర్, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

తాండూరు పట్టణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడతామని వెల్లడించారు. మంగళవారం ఆర్యవైశ్య కళ్యాణమండపంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణానికి కాగ్న నది నుంచి తాగునీరు అందించేందుకు 110 కోట్లతో చేపడుతున్న పనులను ఏడాదిలోగా పూర్తి చేసి ప్రజలకు నీరు అంధించడమే లక్ష్యమన్నారు. 30 నుంచి 35 ఏళ్ల క్రితం వేసిన పైప్ లైన్ ల వల్ల సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతు న్నాయని వాటికి మరమ్మత్తులతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు నూతన కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి 25.8 కోట్లతో పైప్ లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పట్టణ మౌలిక వసతులు అభివృద్ధిలో భాగంగా 18 కోట్లు సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం పనులు టెండర్లు పూర్తయ్యాయని ఎమ్మెల్యే వెల్లడించారు. రోడ్లు డ్రైనేజీని తాగునీటి వ్యవస్థను దశలవారీగా మెరుగుపరుస్తామని తెలిపారు. ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తాండూర్ లో ఆరు బస్తి దవఖానాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మున్సిపల్ చైర్మన్ నీరజారెడ్డి, మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో మున్సిపల్ పరిధిలోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. వార్డులో సమస్యలను గురించి సత్వర పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు చెప్పారు గత



మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పట్టణాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గుప్తనిధులకు తవ్వకాలు

తాండూర్, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

గుప్తనిధుల కోసం అర్ధరాత్రి వేళ పొలాల్లో పూజలు నిర్వహించి తవ్వకాలు చేపట్టినట్లు పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. యాలాల్ మండల పరిధిలోని బండమీదిపల్లిలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన ఘటన మంగళవారం ఉదయం వెలుగులోకి వచ్చిన ఘటన పై యాలల పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బండమీద పల్లి శివారులో దత్తు రామకృష్ణలకు చెందిన పొలంలో రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టినట్లు సమాచారం అందడంతో దీంతో ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించి దత్తు రామకృష్ణ, తిరుమలేశ్, నారాయణ, ఉద్దరి నర్సింలు, గోపి, పకీరప్ప, దత్తు నర్సింలు, బోగారం శ్రీనివాస్, రాళ్లపేట రాములు, రాత్రి సమయంలో రామకృష్ణ పొలంలో పూజలు నిర్వహించి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు విచారణలో తేలింది. అందిన ఫిర్యాదు ఆధారంగా తొమ్మిది మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తవ్వకాలు ఎందుకు చేపట్టారు పూజలు ఎవరి ఆధ్వర్యంలో జరిగాయి గుప్తనిధుల పేర్లతో జరిగిన ఈ తవ్వకాల వెనుక అసలు ఉద్దేశం ఏంటి అనే కోణాల్లో విచారణ కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి జెసిబి రెండు కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



బీజేపీ ముఖ్య నేతల భేటీ




పార్టీ బలోపేతంపై సమావేశం

జిల్లా బీజేపీ అధ్యక్షుడు గోదావరి అంజిరెడ్డి

అమీన్‌పూర్, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

మండల బీజేపీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ స్వగృహంలో జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి రాష్ట్ర నాయకులు ఆదెల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్కూరి రాజశేఖర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మీనా గౌడ్ తదితర బీజేపీ నాయకులు సమావేశమయ్యారు. మండలంలో పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, రాబోయే పార్టీ కార్యక్రమాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ మండలంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజలతో



నిరంతరం మమేకం కావాలని సూచించారు. ప్రజలతో మమేకమై పనిచేసే నాయకత్వం, కష్టపడే కార్యకర్తల బలం కలిసినప్పుడే పార్టీ మరింత బలోపేతం అవుతుంది. మండలంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి జిల్లా పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మండలంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో బీజేపీని ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను క్రమబద్ధంగా నిర్వహిస్తూ, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సేవా కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు లికొండా లక్ష్మణ్ గుప్తా, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మీనా గౌడ్, ఇతర మహిళా నాయకురాళ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజరాజేశ్వరి కాలనీకి చెందిన పలువురు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కార్యకర్తకు ఆర్థిక సహాయం

మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ నీలం మధు ముదిరాజ్

పటాన్ చెరు, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

రోడ్డు ప్రమాదంలో గాయపడి సనత్ నగర్ ఈఎస్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బొల్లారం డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను నీలం మధు ముదిరాజ్ మంగళవారం పరామర్శించారు. ఆయనకు సంబంధించిన ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని అత్యుత్తమ చికిత్స అందించాలని వైద్యులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా తక్షణ సహాయం రూ.50వేలు అందజేశారు. బాధితుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.





ముదిరాజ్ లు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలి

బిసి (డి) నుండి ముదిరాజులను బిసి (ఎ)లోకి చేర్చాలి

మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్

నర్సాపూర్, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

నర్సాపూర్ లో ముదిరాజ్ ఆత్మీయ సమ్మేళనం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు మన్నే దిగంబర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పరి శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముదిరాజులు అత్యధిక జనాభా కలిగిన కులమని, రాజకీయంగా, విద్యా, ఆర్థిక ఉద్యోగ రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజ్ బిడ్డలు ఓటును హక్కుగా భావించి నమ్ముకోవాలని పిలుపునిచ్చారు. పిలుస్తే కాదు తెలిస్తే రావాలి అని అన్నారు. ముదిరాజ్ యువత చైతన్యవంతులు అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజులను ప్రస్తుతం ఉన్న బిసి (డి)నుండి బిసి (ఎ)లోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసి(ఎ)లోకి మారిస్తేనే ముదిరాజులకు న్యాయం జరుగుతుందని, లేకపోతే రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అలాగే ముదిరాజులం దరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో నర్సాపూర్ మండలంలోని వివిధ గ్రామాల నుండి ముదిరాజ్ కుల బాంధవులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ అధ్యక్షులు మన్నే దిగంబర్ నిజ్జన రమేష్ ముదిరాజ్, ఓయూ జేఏసీ అధ్యక్షులు బల్ల సత్తయ్య తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు జగన్ ముదిరాజ్, ఓయూ జేఏసీ నాయకులు సైలేంద్ర శివయ్య, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి ప్రభాకర్ ఐఐపి రాష్ట్ర అధ్యక్షులు ఈటల భద్రయ్య రాష్ట్ర



నాయకులు అల్లిపూర్ సర్పంచ్ కుమార్ ముదిరాజ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ బుల్లెట్ వెంకన్న కళాకారులు అశ్విని ముదిరాజ్, గంగాధర్ జై ముదిరాజ్ మీడియా నాయకులు, యువజన సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసును ఛేదించిన సంగారెడ్డి జిల్లా పోలీసులు

15 ఏళ్ల బాలుడిని గుర్తించిన సురక్షితం

సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :



రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్.559/2026, బాయ్ మిస్సింగ్ కేసును పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు. కంది మండలం కోయగుండు తండాకు చెందిన మెన్సోత్ గోపాల్ తన 15 ఏళ్ల కుమారుడు ప్రదీప్ రాజ్‌ను సెప్టెంబర్ 21వ తేదిన ఉదయం కౌలంపేట్ గ్రామ బస్టాండ్ వద్ద పాఠశాలకు వెళ్లేందుకు బస్సు ఎక్కించగా, సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. పాఠశాలకు కూడా హాజరు కాలేదని తెలుసుకున్న తల్లిదండ్రులు బాలుడి కోసం బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అదే రోజు సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ-×× హారిక, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూరల్, క్రైమ్ పోలీసులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, బాలుడి ఆచూకీ కోసం అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టి, సాంకేతిక ఆధారాలతో పాటు క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలలో భాగంగా మంగళవారం సాయంత్రం హైదరాబాద్‌లోని భారత్ నగర్ మార్కెట్ ప్రాంతంలో బాలుడిని గుర్తించి సురక్షితంగా తీసుకొని వచ్చి, తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ కేసులో సమర్థవంతంగా పనిచేసిన సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హారిక, కానిస్టేబుళ్లు రాజు, షకీర్, సదాశివపేట పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, పట్టణ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ సాయికుమార్ లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. మిస్సింగ్ కేసుల్లో ప్రతి నిమిషం కీలకమని, పోలీసులు సమన్వయంతో పనిచేసి తప్పిపోయిన బాలుడిని సురక్షితంగా గుర్తించడం అభినందనలు తెలిపారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యం

ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

తాండూర్, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

తాండూర్ ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి వాటి పరిష్కారం చూపడమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తాండూర్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని 26, 27, 33,34, 35, 36వ వార్డులలో నిర్వహించిన స్వచ్ఛ తాండూర్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని క్షేత్రస్థాయిలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయా అవార్డులో పర్యటిస్తూ మురుగు కాలువల శుభ్రత చెత్త సేకరణ రోడ్డు వీధుల పరిశుభ్రత దోమల నివారణ చర్యలు స్వయంగా పరిశీలించారు. పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా ఏదైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను కూడా ప్రజలకు అడిగి తెలుసుకున్నారు. వార్డులోని డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదన సిద్ధం చేసి పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంతో పాటు పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు దోమల నివారణ కోసం నిరంతరం పాలింగ్ నిర్వహించాలని రోడ్ల వీధుల పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. స్వచ్ఛ తాండూర్ స్పెషల్ డ్రైవర్ కేవలం ప్రత్యేకంగా కాకుండా నిరంతరం ప్రక్కగా కొనసాగించాలని మునిసిపల్ అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేసే ప్రజలకు మెరుగైన పరిశుద్ధ సేవలు అందించాలని



అన్నారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాలను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. కేంద్రంలోని పరిస్థితులు పిల్లలకు అందుతున్న సౌకర్యాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అవసరమైన సౌకర్యాల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు పట్టణానికి పరిశుభ్రంగా ఉంచడంలో మునిసిపాలిటీ తో పాటు ప్రజలు భాగస్వామ్యం కూడా కీలకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్పర్సన్ నిరజబాల్ రెడ్డి కమిషనర్ రాకేష్,వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, వార్డ్ కౌన్సిలర్లు, అధికారులు, సీనియర్ నాయకులు మున్సిపల్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల ఓటు హక్కు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా ర్యాలీ

మాజీ మంత్రి చంద్రశేఖర్ టిజిఐఐసి చైర్మన్ మాజీ నిర్మలా జగ్గారెడ్డి

సంగారెడ్డి, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

దేశ వ్యాప్తంగా ఓటు హక్కు పరిరక్షణ కోసం ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన ర్యాలీలో భాగంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల ఓటు హక్కు రక్షణ కోసం పట్టణంలో మహా నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఐలమ్మ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు సాగిన ఈర్యాలీలో మాజీ మంత్రి జహీరాబాద్ ఇంచార్జీ డాక్టర్ ఎ.చంద్రశేఖర్ ప్రత్యేకంగా పాల్గొని, ప్రజల ఓటు హక్కును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేస్తూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటానికి తన సంపూర్ణ మద్దతును ప్రకటించి సిఇసి జ్ఞానేశ్ కుమార్ తీసుకున్న ఓటు చోరీ వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలకు నిరసిస్తూ వారు వెంటనే రాజీనామా చేయాలని గళం ఎత్తారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తుందని ఈ ర్యాలీ ద్వారా వారు స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ ర్యాలీలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ గళాన్ని వినిపించడం జరిగింది.



సీఐ బదిలీ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు



సంగారెడ్డి, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

స్థానిక సిసిఎస్ పోలీసు స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహించిన శివకుమార్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా పోలీస్ సిబ్బంది, ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ



సీఐగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి సమస్యలను సానుకూలంగా స్పందించారన్నారు. అనంతరం సీఐ శివకుమార్ మాట్లాడుతూ తన విధుల నిర్వహణలో సహకరించిన పోలీస్ సిబ్బందికి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఐ. శ్రీకాంత్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా పోలీసు సిబ్బందికి రెయిన్ కోట్స్ పంపిణీ

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి, అక్టోబర్ 6, వార్త దీపిక న్యూస్ :

జిల్లాలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది వర్షాకాలంలో సురక్షితంగా విధులు నిర్వహించేందుకు రెయిన్ కోట్స్‌ను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ పోలీసు సిబ్బంది ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తున్నారని, సిబ్బంది ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన రక్షణ సామగ్రి ఉలన్ జాకెట్స్, ఉలన్ బ్లాంకెట్స్ దశల వారీగా అందిస్తున్నామని పేర్కొన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించి, మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ సురేష్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.





నగరాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తాం: మేయర్ కొలగాని శ్రీనివాస్

47 వ డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

వార్త దీపిక న్యూస్ :

నగర అభివృద్ధి... సంక్షేమానికి మా పాలకవర్గం పెద్దపీట వేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధిలో భాగంగా మంగళవారం 47 వ డివిజన్ లో మేయర్ కొలగాని శ్రీనివాస్ పర్యటించారు. డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, స్థానిక కార్పోరేటర్ గాజ రమ శివరాం తో కలిసి నగరపాలక సంస్థ కు చెందిన రూ. 10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం డివిజన్ లో ఉన్న పెండింగ్ సమస్యలు తనిఖీ చేసి పరిశీలించారు. స్థానిక ప్రజలను పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమస్యలను మేయర్ దృష్టికి తేవడంతో స్పందించిన మేయర్ త్వరలోనే సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. డివిజన్ లో చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ. . కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో కరీంనగర్ నగరపాలక సంస్థ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు మా పాలకవర్గం కృషి చేస్తుందని తెలిపారు. కేంద్ర మంత్రి సలహా సూచనలతో నగర ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంలో పెద్ద పీట వేశామని తెలిపారు. బండి సంజయ్ కుమార్ గారి సూచన మేరకు నగరంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామో అంతకు రెట్టింపుగా ఆడబిడ్డల సంస్మృతి, సాంప్రదాయమైన బదుకమ్మ వేడుకలు, దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. నగర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు కన్నుల పండగలా సాగే బతుకమ్మ వేడుకలకు 66 డివిజన్లలో బతుకమ్మ పాయింట్ల తో పాటు చివరి రోజు నిమజ్జనం పాయింట్ల వద్ద కూడ భారీ ఏర్పట్లు చేసి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. నగర అభివృద్ధి లో భాగంగా 47 వ డివిజన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి... ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నగరపాలక సంస్థ ఎంజిఎఫ్ నిధుల నుండి గతం 20 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. అంతే కాకుండా 15 ఫైనాన్స్ నిధుల నుండి 25 లక్షల నిధులతో డివిజన్ లో త్వరలోనే మంచి నీటి పైపులైన్ పనులకు శ్రీకారం చుట్టి మూడు కాలనీల్లో ప్రజల త్రాగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అర్బన్ చాలెంజ్ ఫండ్ స్కీంలో ప్రతిపాదనలు ఇప్పటికే సిద్దం చేసి టెండర్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. త్వరలోనే యూసిఎఫ్ నిధులతో నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుందర నగరంగా మార్చుతామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ





అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

రెండో గిరి ప్రదక్షిణకు పోటెత్తిన భక్తజనం

సుమారు 2 వేల మందితో వైభవంగా ప్రారంభం

కొత్తపల్లి: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం. పరిధిలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రెండో గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సుమారు రెండు వేల మందికి పైగా భక్తులు పాల్గొని గిరి ప్రదక్షిణలో భాగస్వాములయ్యారు.కార్యక్రమాన్ని ముందుగా గోమాత పూజతో ప్రారంభించి, అనంతరం హనుమంతునికి ప్రత్యేక పూజలు నిర్వహించ్లా ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు, సేవా కార్యక్రమాలకు కూడా వేదికగా నిలుస్తుందని ఆలయ కమిటీ బండ గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.ఈయొక్క కార్యక్రమంలో డాక్టర్ రాజ భాస్కర్ రెడ్డి, బోగ సుదర్శన్, పెద్ది కొమురయ్య, ముత్యం గణపతి, బండ కిషన్ రెడ్డి, మరియు సుమారు రెండు వేలవరకు భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు



Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984